# వాస్తవ ఘటనల సమాహారమే జీవితచరిత్రలు

## కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు



సదస్సును ప్రారంభిస్తున్న అకాడమీ కార్యదర్శి కే శ్రీనివాసరావు, శివారెడ్డి

**విజయవాడ కల్చరల్:** వాస్తవ ఘటలన సమాహారం జీవిత చరిత్రలు అని భావితరాలకు మార్గదర్శకాలు అని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కే శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ, సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని కళాశాలలో శనివారం తెలుగులో సాహిత్యంలో ఆత్మకథలు అంశంగా సాహిత్య సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతరాత్మ అంతర్మథనమే ఆత్మకథలు అని కందుకూరితో ప్రారంభమైన ఆత్మకథలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. నాటి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలను అధ్యయనం చేయవచ్చునని తెలిపారు.

సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడు మాధవ్ కౌశిక్ మాట్లాడుతూ సాహిత్య అకాడమీ భాషా సంస్కృతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఆత్మకథలు సాహిత్య సమాలోచన కార్యక్రమంలో సాహితీవేత్త కే శివారెడ్డి, సిద్ధార్థ కళాపీఠం ఉపాధ్యక్షుడు ఎన్. లలితప్రసాద్ ప్రసంగించారు. తెలుగు సాహిత్యంలో ఆత్మకథలు అంశంగా జరిగిన సమావేశంలో కుర్రా జితేంద్రబాబు(రాజకీయ ఆత్మకథలు) గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి(సాహిత్య- సాంస్కృతిక ఆత్మకథలు), కేఎస్ మల్లీశ్వరి(మహిళా ఆత్మకథలు) కల్లూరి భాస్కరం(నా జీవిత యాత్ర), వాసిరెడ్డి నవీన్(హంపీ నుంచి హరప్పాదాకా), కొలకలూరి మధురజ్యోతి(యాత్ర స్మృతి) అంశంగా ప్రసంగించారు. సమావేశంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కథా వార్షిక సంపాదకుడు వాసిరెడ్డి నవీన్, గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.